# భారతీయ కళాకార్ సంఘ్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన లకార్యదర్శిగా చిప్పకుర్తి శ్రీనివాస్ నియామకం





**మంచిర్యాల జిల్లా (శుభోదయం న్యూస్):**

అక్టోబర్ 28 , 29 తేదీలలో ఉత్తర ప్రదేశ్ రాష్ట్రములోని ఝాన్సీ లో జరిగిన భారతీయ కళాకార్ సంఘ్ జాతీయ సమావేశానికి మంచిర్యాల జిల్లా కు చెందిన ప్రముఖ చిత్రకారుడు, చిప్పకుర్తి ఆర్ట్స్ అకాడమీ వ్యవస్థాపక అధ్యక్షులు, చిత్రకళా ఉపాధ్యాయులు ఐన చిప్పకుర్తి శ్రీనివాస్ కు ఆహ్వానం అందింది. ఈ మేరకు శ్రీనివాస్ సమావేశానికి హాజరైనారు. తన చిత్రకళలో చేస్తున్న సేవను గుర్తించి జాతీయ స్థాయి చిత్రకారుల సంస్థ ఐన భారతీయ కళాకార్ సంఘ్ లో శ్రీనివాస్ కు తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గా పదవి బాధ్యతలు అప్పగించి, నియామక పత్రం అందజేశారు... దేశం నలు మూలల నుండి వేల మంది చిత్రకారులు హాజరు కాగా విజయవంతంగా ముగిసిన ఈ సమావేశంలో సంస్థ వ్యవస్థాపకుడు అంకూర్, జాతీయ అధ్యక్షుడు, కుమార్, యూ పి అధ్యక్షులు పాలన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రాము ఆధ్వర్యంలో శ్రీనివాస్ కు నియామక పత్రాన్ని వేలమంది చిత్రకారుల సమక్షంలో అందజేసారు. రాష్ట కమిటీ ల ఏర్పాటు లో తెలంగాణ రాష్ట్ర కమిటీనీ ఏర్పాటు చేసి నియామక పత్రాలు అందించారు. తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుగా గాజుల రాము, ఉపాధ్యక్షులుగా కొత్తురి మోహన్, వర్కింగ్ ప్రెసిడెంట్ గా బాలు, ప్రచార కార్యదర్శిగా ఆంజనేయులు, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలిగా కాసుల పద్మావతి, మహిళ ప్రధాన కార్యదర్శి గా సాగంటి మంజుల లను నియమించి పదవి బాధ్యతలు అప్పగించి ప్రమాణ స్వీకారం చేయించారు. పెద్ద ఎత్తున జరిగిన ఈ కార్యక్రమం లో శ్రీనివాస్ మాట్లాడుతూ... రాష్ట్ర కమిటీ కళాకారుల హక్కులను కాపాడి చిత్రకళకు మరింత మంచి గుర్తింపు తెస్తామని మాట ఇస్తూ, జాతీయ కార్యవర్గానికి కృతజ్ఞతలు తెలిపారు... రాష్ట్రంలో లోని చిత్రకారులు శ్రీనివాస్ కు అభినందనలు తెలిపారు...

# అకాల వర్షాలకు తడిసిన ధాన్యాన్ని పరిశీలిస్తున్న భాజపా శ్రేణులు






**బీర్కూర్ మండలం, రిపోర్టర్(శుభోదయం న్యూస్):**

రాష్ట్ర వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాలకు బీర్కూర్ మండల వ్యాప్తంగా తడిసిన ధాన్యాన్ని శుక్రవారం రోజు భాజపా శ్రేణులు పరిశీలించి రైతులను పరామర్శించారు. భాజపా మండల అధ్యక్షులు నాగెళ్ల సాయికిరణ్ మాట్లాడుతూ తడిసిన ధాన్యాన్ని ఎలాంటి ఆంక్షలు లేకుండా కొనుగోలు చేయాలని అలాగే రైతులకు క్వింటాలకి 500 రూపాయలు ఇస్తా అన్న బోనస్ ఇవ్వాలని అలాగే వడ్లు కొనుగోలు చేసే సమయంలో తరుగు తీయకుండా వడ్లు కొనుగోలు చేయాలని, అలగే కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫసల్ బీమా యోజన పథకం ఈ రాష్ట్రంలో అమలు చేయాలని ఈరోజు భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో రైతులను కలిసి వారి యొక్క సమస్యలు పరిష్కరించాలని తాసిల్దార్ కార్యాలయంలో స్థానిక తాసిల్దార్ కి వినపత్రం అందజేయడం జరిగింది అని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులని వెంటనే ఆదుకోవాలి అని ఆదుకో లేనిపక్షంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమాలు నిర్వహించి సబ్ కలెక్టర్ కార్యాలయం ముట్టడి చేసి రైతులకు అండగా ఉంటామని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మల్లెల యోగేష్, మండల ఉపాధ్యక్షులు చేపూరి హనుమాన్లు, నూకల రాము ,వడ్ల బసవరాజ్ బిజెపి నాయకులు పండరి, రాజు, విట్టల్ తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన రియాక్ట్ జెఎస్ పై రెండు రోజుల జాతీయ స్థాయి కార్యశాల



**హైదరాబాద్, (శుభోదయం న్యూస్):**

హైదరాబాద్‌లోని చైతన్య భారతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ లోని మాస్టర్ ఆఫ్ కంప్యూటర్ అప్లికేషన్స్ (ఎంసీఏ) విభాగం, పాన్ టెక్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ తో సంయుక్తంగా 2025 అక్టోబర్ 30 31 తేదీలలో "రియాక్ట్ జెఎస్ " పై రెండు రోజుల జాతీయ స్థాయి కార్యశాల విజయవంతంగా ముగిసినది. ఈ వర్క్‌షాప్‌లో విద్యార్థులకు ఆధునిక వెబ్ అప్లికేషన్ అభివృద్ధిలో విస్తృతంగా ఉపయోగించే రియాక్ట్ జెఎస్ పై రెండు రోజుల జాతీయ శిక్షణ అందించబడిందని నిర్వాహకులు తెలిపారు. పాన్ టెక్ సొల్యూషన్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కు చెందిన శ్రీమతి అలేఖ్య వుళ్లా మరియు శ్రీ శివ ప్రసాద్ రిసోర్స్ పర్సన్లుగా పనిచేసి, విద్యార్థులకు రియల్‌టైమ్ అప్లికేషన్ డెవలప్‌మెంట్ పై లోతైన హ్యాండ్స్-ఆన్ సెషన్‌లు అందించారు.చివరి రోజు కార్యక్రమంలో, ఎంసీఏ విభాగాధిపతి డాక్టర్ బి. ఇందిరా పాల్గొన్న విద్యార్థులను అభినందిస్తూ, ఆధునిక ఫ్రంట్-ఎండ్ టెక్నాలజీలపై నైపుణ్యాన్ని పెంపొందించుకోవడం ఎంతో అవసరమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా, అన్ని పాల్గొనేవారికి ఒక హాకథాన్ నిర్వహించబడింది. ఇందులో విద్యార్థులు వర్క్‌షాప్‌లో నేర్చుకున్న కాన్సెప్ట్‌లను ప్రయోగాత్మకంగా ప్రదర్శించే అవకాశం పొందారు. ఈ కార్యక్రమం సీబీఐటీ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సి.వి. నరసింహులు మరియు ఎంసీఏ విభాగం కన్వీనర్ డాక్టర్ బి. ఇందిరా గారి మార్గదర్శకత్వంలో నిర్వహించబడింది. ఈ ఈవెంట్‌ను అసిస్టెంట్ ప్రొఫెసర్ శ్రీ పి. కృష్ణ ప్రసాద్ మరియు డాక్టర్ జి.ఎన్.ఆర్. ప్రసాద్, ఎంసీఏ విభాగం, సీబీఐటీ, సమన్వయకర్తలుగా నిర్వహించారు.ఈ వర్క్‌షాప్ విద్యార్థులకి పరిశ్రమలో అవసరమైన నైపుణ్యాలను అందించి, ఆధునిక వెబ్ డెవలప్‌మెంట్ రంగంలో వారి సామర్థ్యాలను అభివృద్ధి చేసే విలువైన వేదికగా నిలిచింది.

## న్యూరో హాస్పిటల్ ప్రారంభించిన గద్వాల ఎమ్మెల్యే

**గద్వాల్, జిల్లా ప్రతినిధి -రమేష్(శుభోదయం న్యూస్):**

శుక్రవారం గద్వాల జిల్లా కేంద్రంలోని ఐసిఐసి బ్యాంక్ సమీపంలో నందు న్యూరో హాస్పిటల్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిలుగా గద్వాల ఎమ్మెల్యే శ్రీ బండ్ల కృష్ణమోహన్ రెడ్డి హాజరయ్యారు. న్యూరో హాస్పిటల్ ను ఎమ్మెల్యే రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు అనంతరం ఎమ్మెల్యే హాస్పిటల్ ను పరిశీలించారు డాక్టర్ గద్వాల ఎమ్మెల్యే కి శాలువా కప్పి పుష్పగుచ్చం ఇచ్చి ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో మాజీ వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ శ్రీధర్ గౌడ్, మాజీ జెడ్పిటిసి రాజశేఖర్, జిల్లా సీనియర్ నాయకులు జి. వేణుగోపాల్, మాజీ కౌన్సిలర్ నరహరి శ్రీనివాసులు, మాజీ సర్పంచ్ వీరన్న గౌడ్ నాయకులు ఆలూరు రామయ్య శెట్టి ,కొత్త గణేష్, షాషా, దేవేందర్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా వెల్దుర్తి లో 2 రన్ వెల్దుర్తి ఎస్ఐ రాజు

**మెదక్ జిల్లా, ప్రతినిధి బాలా గౌడ్(శుభోదయం న్యూస్)**



దేశ ఐక్యత కోసం పోరాడిన యోధుడు ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేలని వెల్దుర్తి ఎస్ఐ రాజు అన్నారు పటేల్ 150వ జయంతి పురస్కరించుకొని జాతీయ ఐక్యత దినోత్సవం లో భాగంగా శుక్రవారం వెల్దుర్తి లో 2 రన్ నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ భారతదేశపు ఉక్కుమనిషిగా పేరు గాన్చారని ఆయన అన్నారు భారతదేశానికి ఉప ప్రధానిగా మరియు హెూం మంత్రిగా ఆయన స్వతంత్రానంతరం సంస్థానాలను భారతదేశంలో విలీనం చేయడంలో కీలక పాత్ర పోషించాలని అందులో భాగంగా హైదరాబాద్ నిజాం సంస్థానాన్ని కూడా భారత్ యూనియన్ లో కలపడానికి ఆయన చూపిన ధైర్యం రాజకీయ చాణిక్యం మరియు స్థిరమైన సంకల్పం వల్లనే అది సాధ్యమైందని ఆయన అన్నారు వెల్దుర్తి లో నిర్వహించిన2 రన్ లో మొదటి బహుమతి మనుతేజ్ రెండో బహుమతి శశాంక్ మూడో బహుమతి జ స్వంత్ లకు మేము ఇంట్లోఈ కార్యక్రమంలో వెల్దుర్తి యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## తనిఖీల పేరుతో వేధింపులు మానుకోవాలి. ఐక్య విద్యార్థి సంఘాలు

**మంచిర్యాల జిల్లా(శుభోదయం న్యూస్):**



ఈ రోజు మంచిర్యాల జిల్లా కేంద్రంలో ఉన్నత విద్యా సంస్థల్లో జరుగుతున్నటువంటి తనిఖీలు నిలిపివేసి, విద్యార్థుల పెండింగ్ బకాయిలు విడుదల చేయాలని కోరుతూ ఐక్య విద్యార్థి సంఘాలు పాత్రికేయ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ... రాష్ట్రవ్యాప్తంగా సుమారు 8200 కోట్ల విద్యార్థుల ఫీజు బకాయిలు ఉన్నాయని వాటిని చెల్లించాలని, విద్యార్థులు రోడ్లపైకి వచ్చి ఆందోళన చేస్తా ఉంటే రాష్ట్ర ప్రభుత్వం మాత్రం ఫీజులు చెల్లించకుండా ఫీజు బకాయిల్లో అక్రమాలు జరిగాయని తనిఖీల పేరుతో భయభ్రాంతులకు గురి చేయడం మాను కోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం విద్యార్థుల ఫీజుబకాయలు చెల్లించకపోవడంతో అనేకమంది విద్యార్థులు ఉన్నత చదువులు చదివి సర్టిఫికెట్ల కోసం కళాశాలలకు చెప్పులు అరిగేలా తిరుగుతున్నారని యాజమాన్యాలు మాకు స్కాలర్షిప్లు రాలేదు ఫీజులు కడితేనే సర్టిఫికెట్లు ఇస్తామంటూ విద్యార్థులను మానసికంగా ఇబ్బందులకు గురి చేస్తున్నాయని అన్నారు. విద్యార్థులు స్కాలర్షిప్లు విడుదల చేయాలని ఆందోళనలు చేస్తున్న తరుణంలో స్కాలర్షిప్లో అక్రమాలు జరిగాయి అంటూ పేర్కొనడం శోచనీయమని అన్నారు ఇప్పటికైనా ప్రభుత్వం తనిఖీల పేరుతో వేధింపులు మానుకొని విద్యార్థులకు సంబంధించినటువంటి పెండింగ్ ఫీజు బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు చిప్పకుర్తి శ్రీనివాస్, రేగుంట క్రాంతి కుమార్, చిప్పకుర్తి సతీష్, మరియు విద్యార్థులు పాల్గొన్నారు...

## మౌనం వీడండి, నిర్భయంగా ముందుకు రండి మెదక్ అదనపు ఎస్పీ ఎస్. మహేందర్ పిలుపు

**మెదక్ జిల్లా, ప్రతినిధి బాలా గౌడ్(శుభోదయం న్యూస్):**



నివేదన ప్రకారం మహిళల, బాలికల భద్రత కోసం షీటీమ్స్ బృందాలు "మౌనం వీడండి, నిర్భయంగా ముందుకు రండి, వేధింపుల నుండి బయటపడండి" అనే నినాదంతో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయి. జిల్లా అదనపు ఎస్పీ శ్రీ ఎస్. మహేందర్ గారు తెలిపారు ఫిర్యాదులు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని. అక్టోబర్ నెలలో షీటీమ్స్ బృందాలు జిల్లా వ్యాప్తంగా 07 లు, 13 కేసులు నమోదు చేసి, తూప్రాన్ సబ్ డివిజన్‌లో 52 మంది, మెదక్ సబ్ డివిజన్‌లో 36 మంది ఈవ్ టీజర్స్‌ను పట్టుకొని కౌన్సెలింగ్ నిర్వహించాయి. అదనంగా, ప్రభుత్వ పాఠశాలలు మరియు కళాశాలల్లో 69 అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్. మహేందర్ గారు మాట్లాడుతూ, ఎవరు వేధింపులకు గురి చేస్తే లేదా రోడ్డుపై అవమానకరంగా ప్రవర్తిస్తే వెంటనే 100 లేదా షీటీమ్ వాట్సప్ నెంబర్ 8712657963 కు ఫిర్యాదు చేయాలని సూచించారు. ఫిర్యాదు అందిన వెంటనే పోలీసులు స్పందిస్తారని, ఫిర్యాదు చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. మహిళల భద్రత కోసం పోలీసులు సివిల్ డ్రస్‌లలో ముఖ్య కూడళ్లలో పర్యటిస్తున్నారని కూడా చెప్పారు. అలాగే, 18 సంవత్సరాలు నిండకముందే వివాహం జరిగితే 1098 నెంబర్‌కి సమాచారం ఇవ్వాలని, అలాగే మనుషుల అక్రమ రవాణా జరిగినా వెంటనే తెలియజేయాలని సూచించారు. యాంటీ హ్యూమెన్ ట్రాఫికింగ్ యూనిట్ మెదక్ జిల్లాలో ప్రారంభించబడిందని చెప్పారు. ఈ షీటీమ్స్ బృందాలు తూప్రాన్ డీఎస్పీ శ్రీ నరేందర్ గౌడ్, మెదక్ డీఎస్పీ శ్రీ ప్రసన్న కుమార్ ఆధ్వర్యంలో పని చేస్తున్నాయి. బృంద సభ్యులుగా ఏఎస్ఐ వెంకటయ్య, హెడ్ కానిస్టేబుల్ శంకర్, కానిస్టేబుళ్లు ప్రమీల, విజయ్, స్వరూప, గంగామణి తమ తమ విభాగాల్లో విధులు నిర్వహిస్తున్నారు.

